# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-3 21, నవంబరు, 2014

రాబోయే రెండు మూడేళ్లలో రాష్ట్రంలోని ఆర్ అండ్ బి రోడ్లన్ని బాగు పడాలని, పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడవద్దని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అన్నారు. ఆర్ అండ్ బి రోడ్లను మెరుగు పరచడం కోసం బడ్జెట్‌లో ఇప్పటికే నిధులు కేటాయించిన ప్రభుత్వం శుక్రవారం పనులకు పరిపాలన అనుమతులు ఇచ్చింది. ఫైలుపై ముఖ్యమంత్రి సంతకం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆర్ అండ్ బి శాఖ కార్యదర్శి సునిల్ శర్మ, ఇ ఎన్ సి రవీందర్ రావు, సిఇ బిక్షపతి తదితరులతో మాట్లాడుతూ ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయించిన నిధులే కాకుండా రాబోయే రెండు బడ్జెట్లలో కూడా రహదారుల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఈ పనులన్నీ పకడ్బందీగా జరగాలని, నిర్ణీత సమయంలో పనులు జరగడంతో పాటు నాణ్యత కూడా ఉండాలన్నారు. ఐదేళ్ల వరకు రోడ్ల నిర్వహణ కూడా కాంట్రాక్టర్లే చూసుకునేలా నిబంధనలు కూడా రూపొందించాలని చెప్పారు.

వాటి వివరాలు ఇలా ఉన్నాయి.

- రూ. 3704 కోట్ల వ్యయంతో 2721 కిలోమీటర్ల సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా మార్చడం
- రూ. 1974 కోట్ల వ్యయంతో గోదావరి, కృష్ణా, ఇతర నదులు, ఉప నదులు, వాగులపై 390 బ్రిడ్జిల నిర్మించడం.
- రూ. 2585 కోట్ల వ్యయంతో 149 మండల కేంద్రాలకు జిల్లా కేంద్రానికి మధ్య సింగిల్ లేన్ రోడ్డును డబుల్ రోడ్లుగా మార్చడం.
- రూ. 2400 కోట్లతో 10 వేల కిలోమీటర్ల రహదార్లకు మరమ్మత్తులు చేయడం.

---

సిపిఆర్ఓ టు సిఎం